# చైతన్య గళం
తెలుగు దిన పత్రిక

సంచిక :181 సంపుటి : 1 హైదరాబాద్, రంగారెడ్డి, నాగర్ కర్నూల్, మహబూబ్‌నగర్ ఆదివారం 04-8 -2024 వెల : .రూ. 5.00










## తెలంగాణలో పులవురు ఐఎఎస్‌ల బదిలీ

### ఎస్సీ డెవలప్‌మెంట్ కమిషనర్‌గా టికె శ్రీదేవి

హైదరాబాద్,

తెలంగాణలో మరోసారి పలువురు ఐఏఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. ఎనిమిది మందిని బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. వికాస్ రాజ్‌కు ప్రభుత్వం కీలక బాధ్యతలు అప్పగించింది. ఆయనను రవాణా, హౌసింగ్ జనరల్ అడ్మినిస్ట్రేషన్ ప్రత్యేక కార్యదర్శిగా నియమించింది. స్మార్ట్ గవర్నెన్స్‌తోపాటు కేంద్రంతో కోఆర్డినేషన్ బాధ్యత ఇచ్చారు. -మిగతా 2 లో




## సిద్దిపేట జిల్లాలో అడుగంటుతున్న ప్రాజెక్టులు

- మిడ్ మానేరు నుంచి నీటిని పంపింగ్ చేయండి
- మంత్రి ఉత్తమ్‌కుమార్‌కు హరీష్ రావు లేఖ

03,ఆగష్టు (చైతన్యగళం)-హైదరాబాద్,

సిద్దిపేట జిల్లాలోని ప్రాజెక్టులు అడుగంటిపోతున్నాయని, జలాశయాల్లో నీళ్లు లేక, వర్షాలు రాక రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని హరీశ్‌రావు అన్నారు. పంటలు వేయాలా? వద్దా అనే అయోమయంలో రైతులు ఉన్నారని చెప్పారు. మిడ్‌మానేరు నుంచి నీటిని పంపింగ్ చేసేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలంటూ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి లేఖ రాశారు. గతేడాది ఆగస్టులో ఆయా జలాశయాల్లో నీరు నిల్వ ఉన్నదని పేర్కొన్నారు. 'సిద్దిపేట జిల్లాలోని అన్నపూర్ణ (అంతగిరి) రిజర్వాయర్, రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండ పోచమ్మ సాగర్‌లు పూర్తిగా నీళ్లు లేక రిజర్వాయర్లు అడుగంటి పోయే పరిస్థితికి చేరుకున్నాయి. గత సంవత్సరం ఇదే ఆగస్టు నెలలో అనంతగిరి రిజర్వాయర్‌లో 3.32 టీఎంసీల నీళ్లు ఉంటే ప్రస్తుతం 0.75 టీఎంసీలు, రంగనాయక -మిగతా 2 లో



## కేదార్‌నాథ్‌లో చిక్కుకున్న తెలుగువారు

-ఆహారం, నీరు దొరక్క అవస్థలు

-సాయం కోసం కేంద్రమంత్రి బండికి వినతి

న్యూఢిల్లీ,

ఉత్తరాఖండ్‌లో భారీ వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నారు. కేదార్‌నాథ్ ప్రాంతంలో అయితే కుండపోతగా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో కేదార్‌నాథ్‌కు వెళ్లిన అనేక మంది యాత్రికులు వర్షాలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఎదురయ్యింది. అలాగే పలువురు తెలుగు యాత్రికులు కూడా కేదార్‌నాథ్ వద్ద వరదల్లో చిక్కుకున్నట్లు తెలుస్తోంది. క్లౌడ్ బరస్ట్, భారీ వర్షాల కారణంగా నడక మార్గం -మిగతా 2 లో

# అమెరికా పర్యటనకు సీఎం రేవంత్



- మంత్రి శ్రీధర్ బాబుతో పాటు అధికారుల బృందం
- పదిరోజుల పాటు పలు దిగ్గజ కంపెనీలతో చర్చలు
- ఆరో తేదీ పెప్సికో, హెచ్‌సీఏ ప్రతినిధులతో చర్చలు

03,ఆగష్టు (చైతన్యగళం)-హైదరాబాద్,

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అమెరికా ప్రయాణం ప్రారంభం అయ్యారు . శనివారం రాత్రి ఆయన శంషాబాద్ విమానాశ్రయం నుంచి బయల్దేరారు. మధ్యాహ్నానికి ఆయన అమెరికా చేరుకుంటారు. దాదాపు పదిరోజుల పాటు అమెరికా, దక్షిణ కొరియా దేశాల్లో జరిగే ఈ టూర్‌లో వివిధ పారిశ్రామికవేత్తలతో సమావేశమవుతారు సీఎం రేవంత్ రెడ్డి. ఈ టూర్‌లో సీఎం రేవంత్‌రెడ్డితోపాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు కూడా ఉన్నారు. వేకువజామున 4.35 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు కలిసి అధికారుల బృందంతో అమెరికా, దక్షిణ కొరియా టూర్‌కు వెళతారు. మధ్యాహ్నం మూడు గంటలకు ఈ బృందం న్యూయార్క్ చేరుకుంటుంది. ఆరోజు విశ్రాంతి తీసుకున్న -మిగతా 2 లో



## అక్రమార్కులను వదిలే ప్రసక్తి లేదు

### పాలనను గాడిలో పెడుతున్నాం

### మీడియాతో సిఎం చంద్రబాబు

03,ఆగష్టు (చైతన్యగళం)అమరావతి,

అక్రమాలకు పాల్పడిన అధికారులను వదిలేది లేదని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. పాలనను గాడిలో పెడుతున్నామని, అక్రమాలను వెలికి తీస్తున్నామని అన్నారు. అక్రమార్కులు ఎవరైనా వదిలి పెటట్బోమని అన్నారు. మంగళగరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. వినతులు అన్నింటిని పరిష్కరించడమే తమ లక్ష్యమన్నారు. రెవెన్యూ -మిగతా 2 లో




## దేశంలో పెరుగుతున్న డెంగ్యూ కేసులు

న్యూఢిల్లీ :

దేశంలో విపరీతంగా పెరుగుతున్న డెంగీ కేసులు తీవ్ర ఆందోళనకు గురి చేస్తున్నాయి. ఈ మేరకు అప్రమత్తంగా ఉండాలంటూ దేశంలోని రాష్ట్రాలను కేంద్రం కోరింది. ముఖ్యంగా, కర్నాటక, కేరళ, తమిళనాడులో డెంగీ కేసులు భారీగా పెరుగుతున్నందున కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఉన్నత స్థాయి అంతర్-మంత్రిత్వ సమీక్ష సమావేశాన్ని నిర్వహించింది. డెంగీ వ్యాప్తిని నిరోధించటానికి రాష్ట్రాలు అప్రమత్తంగా ఉండాలని కోరింది. డెంగ్యూ కేసులు అత్యధికంగా నమోదవుతున్న తొమ్మిది రాష్ట్రాలు, 18 మునిసిపాలిటీలతో సమావేశం జరిగింది. గతేడాది ఇదే కాలంతో పోలిస్తే భారత్‌లో డెంగీ కేసులు ఈ సంవత్సరం 50 శాతం పెరిగాయి. ఢిల్లీ, కర్నాటక, తమిళనాడు, తెలంగాణలతో సహా తొమ్మిది అధిక ప్రభావిత రాష్ట్రాల్లో డెంగీ పరిస్థితి, సంసిద్ధత స్థితిపై ఉన్నత స్థాయి సమీక్షా సమావేశానిక -మిగతా 2 లో

# పేదల సంక్షేమం లక్ష్యంగా కాంగ్రెస్ పాలన

- రైతులను రాజులను చేయాలన్నదే సంకల్పం
- రుణమాఫీ, రైతుభరోసాతో వారికి అండగా నిలిచాం
- ఇందిరమ్మ ఇళ్లను యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తాం
- కాంగ్రెస్ పాలనను చూసి తట్టుకోలేక పోతున్న బిఆర్ఎస్
- కాళేశ్వరం కుంగినా కించిత్ పశ్చాత్తాపం లేని నేతలు
- భూపాలపల్లి జిల్లాలో ఎకరాకు కూడా నీరివ్వని నేతలు
- భూపాలపల్లి జిల్లాలో ఇండస్ట్రియల్ పార్క్‌కు మంత్రుల శంకుస్థాపన



03,ఆగష్టు (చైతన్యగళం)-జయశంకర్ భూపాలపల్లి,

పేదోడి ఆలోచనకు అనుగుణంగా గాంధీనగర్ ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ప్రజల దీవెనలతో రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని చెప్పారు. అభివృద్ధి, సంక్షేమం తమ ప్రభుత్వానికి రెండు రెండు కళ్లు, జోడెడ్ల లాగా సాగుతున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పిన మాట ప్రకారం రైతు రుణమాఫీ, రైతు భరోసా, పంటకు ఇన్స్‌రెన్సు, విత్తనాలకు సబ్సిడీ ఇస్తూ రైతులను రాజులుగా చేస్తున్నామని వెల్లడించారు. శనివారం నాడు భూపాలపల్లి జిల్లాలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్‌బాబు, సీతక్క పర్యటించారు. గాంధీనగర్ ఇండస్ట్రియల్ పార్క్‌కు శంకుస్థాపన చేశారు. వనమహోత్సవం కార్యక్రమంలో మంత్రులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి -మిగతా 2 లో

## దళితబంధు దారి మళ్లితే చర్యలు

### డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క హెచ్చరిక




ఖమ్మం, దళితబంధు దారి మళ్లితే ఊరుకునేది లేదని డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క హెచ్చరించారు. చింతకానిలో దళిత బంధు అమలుపై డిప్యూటీ సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. -మిగతా 2 లో

# అమెరికా పర్యటనకు సీఎం రేవంత్

(మొదటి తరువాయి)

తర్వాత నాల్గో తేదీ నుంచి అధికారిక కార్యక్రమాల్లో సీఎం బృందం పాల్గొంటుంది. నాల్గో తేదీన మొదట న్యూజెర్సీలో ఉన్న ప్రవాస తెలంగాణ ప్రజలతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అవుతారు. వీలున్నంత వరకు రాష్ట్రాభివృద్ధి కోసం ప్రయత్నాలు చేయాలని వారిని కోరనున్నారు. అనంతరే ఐదారు తేదీల్లో వాణిజ్య, వ్యాపార ప్రతినిధులతో న్యూయార్క్‌లో రేవంత్ టీం సమావేశం కానుంది. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరించనుంది. ఆరో తేదీ పెప్సికో, హెచ్‌సీఏ ప్రతినిధులతో చర్చలు జరుపుతారు. న్యూయార్క్ నుంచి వాషింగ్టన్ చేరుకొని అక్కడ వరల్డ్ బ్యాంకు ప్రతినిధులతో భేటీ అవుతారు. ఏడో తేదీన డల్లస్‌లో బిజినెస్ సంస్థల ప్రతినిధులతో మరో భేటీ ఉంటుంది. అక్కడ గాంధీ స్మృతి కేంద్రాన్ని సందర్శిస్తారు. తర్వాత రోజు శాన్‌ఫ్రాన్సిస్కోలో యాపిల్ ఉత్పాదక బృందం, ట్రైనెట్ సీఈవో, ఇతర వ్యాపర సంస్థల ప్రతినిధులు, 9న గూగుల్, అమెజాన్ సంస్థ ప్రతినిధులతో సమావేశమవుతారు. ఆ రోజు సాయంత్రం తెలంంగాణ ఎన్‌ఆర్ఐలతో మాట్లాడనున్నారు. అక్కడి నుంచి సీఎం నేరుగా దక్షిణకొరియా చేరుకుంటారు. సియోల్‌లో 12,13 తేదీల్లో ఎల్పీ, శామ్‌సంగ్ సహా వివిధ వ్యాపార సంస్థల అధినేతలతో భేటీ అవుతారు. తెలంగాణలో పెట్టుబడులకు అవకాశం ఉన్న పరిస్థితులు వాళ్లకు



వివరించనున్నారు. అనంతరం అక్కడ నుంచి బయల్దేరి హైదరాబాద్ చేరుకుంటారు. పద్నాలుగు రోజుల పాటు ముఖ్యమంత్రి అమెరికా, దక్షిణ కొరియా దేశాల పర్యటన చేయనున్నారు. ఆగస్టు 14 వరకూ సీఎం షెడ్యూల్ కొనసాగనుంది. సీఎం వెంట సీఎస్ శాంతి కుమారి, ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబులు సైతం విదేశాలకు వెళ్లనున్నారు. ఆగస్టు 5 వ తేదీన మరో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అమెరికా వెళ్లనున్నారు. నేటి నుంచి 9 వ తేదీ వరకూ న్యూయార్క్, వాషింగ్టన్, డల్లాస్ , శాన్ ప్రాన్సిస్కో నగరాల్లో పర్యటించనున్నారు. అమెరికాలో పలువురు వ్యాపార వేత్తలతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాలు చేసుకోనుంది. 5వ తేదీన న్యూయార్క్ కాగ్నిజెంట్ సీఈఓతో భేటీ కానున్నారు. 6న పెప్సికో, హెచ్‌సీఏ ఉన్నతాధికారులతో సమావేశంతో పాటు ఐటి సంస్థలతో భేటీ కానున్నారు. 7న చార్లెస్ స్కాబ్ హెడ్, మహాత్మా గాంధీ మెమోరియల్‌ను సందర్శించనున్నారు. 8వ తేదీన కాలిఫోర్నియాలో ట్రినెట్ సీఈఓ, ఆరమ్, ఆమ్ జెన్ సంస్థల ప్రతినిధులతో భేటీ కానున్నారు. 9న గూగుల్ సినియర్ ప్రతినిధులతో సమావేశం జరిగింది. 10న అమెరికా నుంచి బయలుదేరి 11న దక్షిణ కొరియాకు సీఎం బృందం వెళ్లనుంది. 12న సియోల్‌లో యూయూ పార్మ, కొరియన్ ఫెడరేషన్ ఆఫ్ టెక్స్‌టైల్ ఇండస్ట్రీ ప్రతినిధులతో సమావేశం కానుంది. 13న హాన్ రివర్ ప్రాజెక్టుపై డిప్యూటీ మేయర్ జూ యంగ్ టాయ్‌తో భేటీ కానుంది. 14న హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణం కానున్నారు. గడిచిన సారి విదేశాల పర్యటనతో నలబై వేల కోట్ల పెట్టుబడులను రేవంత్ తీసుకొచ్చారు. ఈ పది రోజుల పాటు పారిశ్రామిక దిగ్గజాలతో 52 సమావేశాల్లో పాల్గొననున్నారు. రూ.50 వేల కోట్ల పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందాలు ఉంటాయని అధికార వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఐటీ, ఫార్మా, ఇతర పరిశ్రమల రంగంలో ఇప్పటికే రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టిన పలు అంతర్జాతీయ సంస్థల ప్రధాన కార్యాలయాల్లో కంపెనీల అధిపతులతో సీఎం నేతృత్వంలోని బృందం సమావేశం కానుంది.

# పేదల సంక్షేమం లక్ష్యంగా కాంగ్రెస్ పాలన

(మొదటి తరువాయి)

పొంగులేటి మీడియాతో మాట్లాడుతూ.. ఎమ్మెల్యేలు కోరిన విధంగా భూములు సాగు చేసుకుంటున్న వారికి పట్టాలు ఇస్తామని తెలిపారు. ఈ నెల చివరి వరకు 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను యుద్ధ ప్రాతిపదికన ప్రతి గ్రామానికి ఇస్తామని ఉద్ఘాటించారు. కేసీఆర్ ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఇస్తామని ఇదిగో అదిగో అని మాయ మాటలు చెప్పి పదేళ్లలో కేవలం 1.50 లక్షల ఇళ్లను మాత్రమే కట్టిందని.. కానీ తమ ప్రభుత్వం మొదటి విడతలోనే 4.50 లక్షల ఇళు కట్టిస్తుందని అన్నారు. కేంద్ర బ్జడెట్‌లో తెలంగాణ పేరు ఎత్తలేదని, రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేశారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ధరణి వల్లే బీఆర్ఎస్ కొంప మునిగిందన్నారు. ధరణితో అనేక కుటుంబాలు రోడ్డున పడ్డా.. ఇంకా బీఆర్ఎస్ నేతలకు సిగ్గు రాలేదని విమర్శించారు. అసెంబ్లీలో నిస్సిగ్గుగా ఇంకా ధరణిని సమర్ధించు కుంటున్నారని విమర్శించారు. రైతును రాజు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడుతుందన్నారు. ప్రభుత్వ భూముల్లో సాగుచేసే వారి వివరాలు సేకరించాలని కలెక్టర్‌కు మంత్రి ఆదేశించారు. త్వరలోనే సాగుచేసే అర్హులకు పట్టాదారు పాస్ పుస్తకాలు ఇస్తామన్నారు. రానున్న నెల రోజుల్లో 4.5 లక్షల ఇండ్లను మంజూరు చేస్తామన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఒక్క పథకాన్ని మీ గుమ్మానికి చేరుస్తామని చెప్పారు. భూపాలపల్లికి ఇండస్ట్రియల్ పార్క్ రావడం సంతోషకరమని మంత్రి సీతక్క తెలిపారు. ఉద్యోగాల వేటలో చాలా మంది ప్రజలు ఉపాధి కోసం పట్టణాలకు వెళ్తున్నారని చెప్పారు. మంత్రి శ్రీధర్ బాబు నాయకత్వంలో మారుమూల ప్రాంతాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేస్తూ ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారని అన్నారు. వీటి వల్ల భూపాలపల్లి యువతకు ఉద్యోగావకాశాలు లభిస్తాయని వెల్లడించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ధరణిని తీసుకువచ్చి ఎందరినో ఇబ్బందులు పెట్టారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూమాతను తెచ్చి విజయవంతంగా ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. జాబ్ క్యాలెండర్ తెచ్చామని చెప్పారు. స్కిల్ ఇండియా ద్వారా యువతకు ఉద్యోగావకాశాలు లభిస్తాయని అన్నారు. ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రుణమాఫీ జరిగిందని గుర్తుచేశారు. ఇప్పుడు రేవంత్‌డ్డి నాయకత్వంలో ఒకేసారి రూ. 2లక్షల రుణమాఫీ చేశామని మంత్రి సీతక్క పేర్కొన్నారు.కాంగ్రెస్ పాలనను చూడలేకే బీఆర్ఎస్ నేతలు ధర్నాలు చేస్తున్నారని మంత్రి మండిపడ్డారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మరుసటి రోజు నుండే బీఆర్ఎస్ నేతలు అక్కసు వెళ్లగక్కుతున్నారని విమర్శించారు. రుణమాఫీ చేస్తుంటే కూడా జీర్ణించుకోలేక పోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం బద్నాం చేయడమే లక్ష్యం గా పెట్టుకున్నారని చెప్పారు. బీఆర్ఎస్ నేతలు 7 లక్షల కోట్లు అప్పులు చేసి బయటపడ్డారని తెలిపారు. 10 ఏళ్లలో ఉద్యోగాలు ఇవ్వనీ బీఆర్ఎస్ ఇప్పుడు కొలువు కోసం కొట్లాడం సిగ్గుచేటన్నారు. ఉద్యోగాలు ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టిన నాయకులే ఇప్పుడు ధర్నాలు చేయడం విడ్డూరమన్నారు.జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తే తట్టుకోలేక విమర్శలు చేస్తున్నారని విమర్శించారు. ధరణి వల్ల సామాన్యులు, పేద రైతులు చాలా ఇబ్బందులు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ధరణిని భూమాతగా మారుస్తామంటే అడ్డుతగులుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భూపాలపల్లి జిల్లా ప్రజలకు ఈరోజు చాలా శు భపరిణామం అని అన్నారు. వర్షాలతో దెబ్బతిన్న రహదారుల నిర్మాణానికి 97 కోట్లు మంజూరు చేశామన్నారు..త్వరలోనే ములుగులో స్థల సేకరణ చేసి ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేస్తామన్నారు. ఉద్యోగాలు కూడా పల్లెలలో ఎలా క్రియేట్ చెయ్యాగలమో మంత్రి శ్రీధర్ బాబు నేతృత్వంలో చేస్తామన్నారు. ప్రభుత్వ బాధ్యతలు విస్మరించకుండా అభివృద్ధి చేస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు వ్యాఖ్యానించారు. భూపాలపల్లి జిల్లాలో నీటి వనరులు, ఖనిజ సంపద ఉందని చెప్పారు. అశాస్త్రీయ బద్ధంగా మేడిగడ్డ బ్యారేజి కడితే కుంగిపోవడం ప్రజలంతా చూశారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏదో కుట్ర చేసిందని బీఆర్ఎస్ నేతలు మాట్లాడటం సరికాదని చెప్పారు. అధికారు లను ప్రజల వద్దకు తీసుకెళ్లడం కోసం ప్రభుత్వం ముందుకు సాగుతుందని వివరించారు.అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ఏర్పాటు చేశామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. మంత్రి సీతక్క, సీఎం రేవంత్ రెడ్డి మహిళలను లక్షాధికారులను చేస్తామంటే ప్రతిపక్షాలు విమర్శలు చేశాయని మండిపడ్డారు. ఈ రోజు కోటి మందిని స్వశక్తి మహిళా గ్రూపు సభ్యులుగా చేర్చి మహిళలను లక్షాధికారులు చేయడానికి ప్రణాళికలు రూపొందిం చామని అన్నారు. ఎమ్మెల్యేలు ఇక్కడ పారిశ్రామికంగా అభివృద్ధి చెందడానికి ఎంతో కష్టపడ్డారని అన్నారు. 200 పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తామని అన్నారు. మొట్టమొదటి పరిశ్రమకు శంకుస్థాపన చేస్తామని చెప్పారు. ఐటీ రంగ ఉద్యోగులు కూడా జిల్లాల్లో సాఫ్ట్‌వేర్ కంపెనీలు కావాలని కోరుతున్నారని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. కాళేశ్వరం నిర్మించి భూపాలపల్లికి ఎకరాకు కూడ ఆనీరందించలేక పోయారని అన్నారు. ఈ జిల్లాలో ప్రాజెక్టులు ఉన్నా పనికిరాకుండా, ఈ ప్రాంత ప్రజలకు ఉపయోగ్ పడకుండా ఉన్నాయని అన్నారు. ఇంతకన్నా దౌర్భాగ్యం ఉంటుందా అని అన్నారు. పదేళ్ల పాటు చేయాల్సిన అరచకాలన్నీచేసి ఇప్పుడు కాంగ్రెస్ మంచి పనులు చేస్తుంటే విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు.

## దళితబంధు దారి మళ్లితే చర్యలు

(మొదటి తరువాయి)

వారం లోపల దారి మళ్లిన వాటిని తిరిగి లబ్దిదారులకు అప్పగించాలన్నారు. దుర్వినియోగంలో లబ్దిదారుని పాత్ర ఎంతో స్పెషల్ ఆఫీసర్లది కూడా అంతేనన్నారు. దళిత బంధు పథకంలో చింతకాని మండలం శాచ్యురేషన్ పద్ధతిలో ఎంపికైందని, మొదటి దశ విజయవంతంగా పూర్తి చేసిన వారికి రెండో విడుత నిధులు విడుదల చేస్తామని చెప్పారు. దళిత బంధు కింద మంజూరైనవి లబ్దిదారుల వద్ద ఉన్నాయా? లేదా? అవి దారి మళ్లాయా..? అనేది అధికారులు గుర్తించాలన్నారు. ఇతరులకు అమ్మారా, బదిలీ చేశారా? అనేది తేల్చాలని సూచించారు. వాటన్నిటిని వారంలోగా గుర్తించి తిరిగి లబ్దిదారులకు అందించేందుకు ప్రత్యేక అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. దళిత బందు కింద మంజూరైన యూనిట్లను అమ్మడం, బదిలీ చేయడం నేరమని చెప్పారు. మేకలు, గొర్రెలు ఎందుకు చనిపోయాయని డిప్యూటీ సీఎం లబ్దిదా రులను ప్రశ్నించారు. వాటికి బీమా ఇప్పించారా..? అని అడిగారు. బర్రెలు, ఆవులు ఏమయ్యాయి..? వాటిని ఎక్కడ అమ్ముకున్నారని డిప్యూటీ సీఎం ప్రశ్నించారు. సీబీలు, ట్రాలీలను ఇరిగేషన్, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బీ పనులలో ఉప యోగించాలని అధికారులకు సూచించారు. జేసీబీ యజమానులకు, కాంట్రాక్టర్లకు మధ్య అధికారులు అనుసంధాన కర్తలుగా వ్యవహరించాలన్నారు

## అక్రమార్కులను వదిలే ప్రసక్తి లేదు

(మొదటి తరువాయి)

సంబంధిత సమస్యలపైనే అధికంగా ఫిర్యాదులు వచ్చాయన్నారు. ఈ సమస్యలకు కారణమైన అధికారులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. వైకాపా కారణంగా ప్రతి మండలంలోనూ ఓ భూకుంభకోణం వెలుగు చూస్తోందని తెలిపారు. రికార్డులను కూడా తారుమారు చేశారని చంద్రబాబు ఆరోపించారు. రీసర్వే అస్తవ్యస్తంగా జరగడం వల్లే ప్రజలకు ఇబ్బందులు వస్తున్నాయి. ప్రతి జిల్లాలో రెవెన్యూ సంబంధిత ఫిర్యాదుల స్వీకరణకు ప్రాధాన్యం ఇస్తాం. రెవెన్యూ శాఖను గత ప్రభుత్వంలో నిర్వీర్యం చేశారు. మదనపల్లె ఘటనే రెవెన్యూ శాఖ నిర్వీర్యానికి ఉదాహరణ. వ్యవస్థలను 100 రోజుల్లో గాడిన పెడతాం. రెవెన్యూ శాఖను ప్రక్షాళన చేస్తాం. భూ కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకుంటాం. సమస్యలను విభాగాల వారీగా విభజించి పరిష్కరిస్తాం. వినతులు ఇచ్చేందుకు అమరావతి రాకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తాం. నియోజకవర్గాలు, జిల్లాల్లో ఫిర్యాదులు తీసుకునేలా ఏర్పాట్లు చేస్తాం. నా పర్యటనల వల్ల ఎవరూ ఇబ్బందిపడకుండా మార్పులు తెస్తాం. శాఖల వారీగా సమీక్షలు సత్ఫలితాలు ఇస్తున్నాయని చంద్రబాబు తెలిపారు.

## తెలంగాణలో పులవురు ఐఏఎస్‌ల బదిలీ

(మొదటి తరువాయి)

కమర్షియల్ ట్యాక్స్ శాఖ కమిషనర్‌గా ఉన్న శ్రీదేవిని షెడ్యూల్డ్ క్యాస్ట్ డెవలప్‌మెంట్ కమిషనర్‌గా బదిలీ చేసింది. సయ్యద్ అలీ ముర్తుజా రిజ్వీకి వాణిజ్య శాఖకు సంబంధించి అదనపు బాధ్యతలు అప్పగించారు. రెవెన్యూ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ జాయింట్ సెక్రటరీగా హరీష్‌ను నియమించింది. ప్రస్తుతం ఈయన ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్‌లో జాయింట్ సెక్రటరీగా ఉన్నారు. ఉదయ్ కుమార్‌ను మార్కెటింగ్ శాఖకు మార్చారు. ప్రియాంకను మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ డిప్యూటీ సెక్రటరీగా మార్చారు. ఈమె ఇప్పటి వరకు సూర్యపేట అడిషనల్ కలెక్టర్‌గా ఉన్నారు. చంద్రశేఖర రెడ్డిని హాకా ఎండీగా బదిలీ చేశారు. ఇప్పుడు ఆయన సహకార శాఖలో జాయింట్ రిజిస్ట్రార్‌గా ఉన్నారు. శ్రీనివాస్ రెడ్డిని మార్క్‌ఫెడ్ ఎండీగా బదిలీ చేశారు. ఇప్పుడు ఈయన వరంగల్ వాణిజ్య పన్నుల విభాగం కమిషనర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

## కేదార్‌నాథ్‌లో చిక్కుకున్న తెలుగువారు

(మొదటి తరువాయి)

దెబ్బతిన్నది. గౌరీకుండ్ – కేదార్‌నాథ్ మధ్య 13 చోట్ల మార్గం విధ్వంసమైంది. దీంతో పలువురు యాత్రికులు ఎక్కడికక్కడ చిక్కుకుపోయారు. దీంతో పోలీసులు, సహాయక బృందాలు యాత్రికులను హెలీకాప్టర్లతో తరలిస్తున్నారు. అయితే అక్కడి ప్రతికూల వాతావరణం సహాయ చర్యలకు విఘాతం కల్గిస్తున్నది. స్థానికులకే ప్రాధాన్యతనివ్వడంతో దూరప్రాంత యాత్రికులు అక్కడే నిలిచిపోయారు. దీంతో ఆహారం, నీరు అందక యాత్రికులు ఇబ్బందులు పడుతున్నారు. కాగా.. కేదార్‌నాథ్ స్వర్గ రోహిణి కాటేజిలో పలువురు తెలుగు యాత్రికులు సహాయం కోరుతూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కు మెసేజ్ చేశారు. ఆహారం, నీరు దొరక్క ఇబ్బందులు పడుతున్నామని తమకు సహాయం అందించాల్సింది గా కేంద్రమంత్రిని తెలుగు యాత్రికులు కోరారు. వెంటనే స్పందించిన బండి సంజయ్.. ఉత్తరాఖండ్ అధికార యంత్రాంగంతో మాట్లాడారు. వారిని సురక్షితంగా బయటకి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు

## సిద్దిపేట జిల్లాలో అడుంగటుతున్న ప్రాజెక్టులు

(మొదటి తరువాయి)

సాగర్‌లో 2.38 టీఎంసీలకుగాను ప్రస్తుతం 0.67 టీఎంసీలు, మల్లన్నసాగర్‌లో 18 టీఎంసీలకుగాను ప్రస్తుతం 8.5 టీఎంసీలు, కొండ పోచమ్మ సాగర్‌లో 10 టీఎంసీలకుగాను ప్రస్తుతం 4.5 టీఎంసీలు మాత్రమే ఉన్నాయి. ఒకవైపు రిజర్వాయర్లలో నీళ్లు లేక, మరోవైపు వర్షాలు కురవక రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. పంటలు వేయాలా వద్దా అనే అయోమయంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. గత సంవత్సరం ఇదే సమయంతో పోలిస్తే జిల్లాల పంటల సాగు విస్తీర్ణం కూడా తగ్గి పోయింది. కాబట్టి రాజకీయాలు పక్కనబెట్టి మిడ్ మానెర్ నుండి అన్నపూర్ణ రిజర్వాయర్, రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండ పోచమ్మ సాగర్‌లకు నీటిని పంపింగ్ చేసేలా ఇరిగేషన్ అధికారులకు వెంటనే ఆదేశాలు జారీ చేయాలని, అదేవిధంగా కాలువల ద్వారా నీటిని విడుదల చేసి ఆయకట్టుకు నీళ్లందించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా రైతాంగం పక్షాన కోరుతున్నానని లేఖలో పేర్కొన్నారు.

## దేశంలో పెరుగుతున్న డెంగ్యూ కేసులు




(మొదటి తరువాయి)

అధ్యక్షత వహించిన కేంద్ర ఆరోగ్య కార్యదర్శి అపూర్వ చంద్ర హాట్ స్పాట్‌లను గుర్తించాలనీ, వెక్టర్ నిఘాను పెంచాలనీ, నివారణ చర్యలు చేపట్టడం కోసం డెంగ్యూ కేసుల జియోట్యాగింగ్, ఆస్పత్రి సంసిద్ధతను నిర్ధారించటం వంటి సూచనలు చేశారు. హైబ్రిడ్ మోడ్‌పై సమావేశానికి హాజరైన ఇతర రాష్ట్రాల అధికారులు గుజరాత్, మహారాష్ట్ర, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్‌ల నుంచి ఉన్నారు. అలాగే, అహ్మదాబాద్, బెంగళూరు, చెన్నై, ఢిల్లీ, హైదరాబాద్, ముంబయితో సహా 18 మున్సిపల్ కార్పొరేషన్లు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నాయి. గడచిన నాలుగేళ్లలో కేసులు ఏటా పెరుగుతున్నాయని అపూర్వ చంద్ర ఉద్ఘాటించారు. 2022లో మొత్తం 2.33 లక్షల కేసులు, 303 మరణాలు నమోదయ్యాయి. 2023లో దేశంలో మొత్తం 2.89 లక్షల కేసులు, 485 డెంగీ మరణాలు రిజిస్టరయ్యాయి. గత కొన్ని సంవత్సరాలుగా పట్టణ ప్రాంతాలు మొత్తం కేసులలో 55-58 శాతం వాటా కలిగి ఉన్నాయి. అయితే, 2023లో ఇది దాదాపు 68 శాతానికి పెరిగింది. గత నాలుగు సంవత్సరాలుగా కేసుల సంఖ్య పెరుగుతున్నప్పటికీ, డెంగీ మరణాల రేటు 1996లో 3.3 శాతం నుంచి 2023లో 0.17 శాతానికి తగ్గిందని కేంద్ర ఆరోగ్య కార్యదర్శి తెలిపారు.

# పర్యావరణ హితం కోరే ప్రతి ఒక్కరూ మట్టి వినాయక ప్రతిమలను ఏర్పాటు చేయాలి

**-దేవిరెడ్డి సుధీర్ రెడ్డి**




**ఎల్ బీ నగర్ ఆగస్టు 3 (చైతన్య గళం):** పర్యావరణ హితం కోరే ప్రతి ఒక్కరూ మట్టి వినాయక ప్రతిమలను ఏర్పాటు చేయాలని ఎల్ బీ నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుదీర్ రెడ్డి సూచించారు. శనివారం రాబోయే వినాయక చవితి సంధర్భంగా పీఅండ్ టీ కాలనీ నందు గణేష్ యువభక్త మండలి ఆధ్వర్యంలో దాదాపు 39 ఫీట్ల మట్టి గణపతి నిర్మాణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు నిర్మించే వినాయక ప్రతిమ పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం సుదీర్ రెడ్డి మాట్లాడుతూ ప్లాస్టర్ అఫ్ పారిస్ విగ్రహాలతో పర్యావరణానికి హాని జరుగుతుందన్నారు. నియోజకవర్గ పరిధిలోని 934 కాలనీల నందు సుమారు 90,000 ఇండ్లలో గణపతిని పూజించేవారంతా.మన పురాతన, శాస్త్రోతమైన సంప్రదాయ మట్టి వినాయకులను పూజించాలని, రసాయన రంగులతో కూడిన ప్లాస్టర్ అఫ్ పారిస్ తో తయారు చేసిన విగ్రహాలు నీటిలో కరగవు.అదే మట్టితో చేసిన విగ్రహాలు అయితే వెంటనే రెండు లేదా మూడు గంటలలో కరగడం జరుగుతుంది.పర్యావరణ హితం కోరే ప్రతి ఒక్కరు మట్టి వినాయక ప్రతిమలను ఏర్పాటు చేసుకోవాలని కోరారు.మనలో ప్రతి ఒక్కరు మట్టి గణపతి విగ్రహాలపై విస్తృతంగా ప్రచారం చేయాలి అని అన్నారు. ప్రతి ఒక్కరు ఈ పండుగ రోజు మట్టి వినాయక విగ్రహాలు ఇంట్లో ఏర్పాటు చేసుకొని పర్యావరణాన్ని కొంత మేర కాపాడాలని కోరారు.మన పూర్వీకులు చెరువు మట్టితో వినాయక విగ్రహాన్ని తయారుచేసి తిరిగి అదే చెరువులో నిమజ్జనం చేసేవారని,మన పండుగల్లోని పరమార్ధం.మన ఆరోగ్యం, ప్రకృతిని కాపాడుకోవడమేనని తెలిపారు.కావున రాబోయే వినాయక చవితి సందర్భంగా మేము చేసే సూచన ఏమిటంటే కాలనీ సంక్షేమ సంఘాలు, అపార్టుమెంట్లు, యువజన సంఘాల వారు మీరు ప్రతిష్టించే విగ్రహాలు మట్టి విగ్రహాలుగా ఎంచుకొని పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని కోరారు.కావున ప్రతి ఒక్కరు రాబోయే రోజుల్లో ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని తాము చేపడుతున్న కార్యక్రమాలు సహృదయంతో స్వీకరించి ఆచరించినప్పుడే అన్నివిధాలా నియోజకవర్గం అభివృద్ధి చెందుతుంది అని అన్నారు.రాబోయే రోజుల్లో వీరిని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలనికోరారు.ఇట్టి కార్యక్రమంలో సీనియర్ నాయకులు బిచేనేపల్లి వెంకటేశ్వరరావు,మాజీ కార్పొరేటర్లు భవాని ప్రవీణ్ కుమార్,రమేష్ ముదిరాజ్,శ్రీశైలం యాదవ్,రవీందర్ రెడ్డి,యాద శంకర్,సభ్యులు నారాయణ రావు,నాగేష్ యాదవ్,రాంకుమార్ రాజు,కర్ణ శ్రీనివాస్,శేఖర్ యాదవ్,శ్రీనివాస్ యాదవ్,కిరణ్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి,స్వామి యాదవ్,జ్ఞానేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## బోనమెత్తిన న రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు.



**శివరాంపల్లి ఆగష్టు 3 (చైతన్య గళం):** శివరాంపల్లిలో బోనాల పండుగ సందర్భంగా రీ మహంకాళి దేవాలయాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డి.ఎం.హెచ్.ఓ డాక్టర్ వెంకటేశ్వరరావు సందర్శించారు ఈ సందర్భంగా ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం డీఎంహెచ్ ఓ వెంకటేశ్వరరావు మాట్లాడుతూఅమ్మవారి బోనాలకు శివరాంపల్లి వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో లో ప్రత్యేక స్థానముందన్నారు. అమ్మవారిని దర్శించుకుంటే సకల బాగ్యాలు కలుగుతాయని, సకాలంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండుతాయాని,ప్రజలు ప్రగాఢ విశ్వాసంతో ఆరాధిస్తారన్నారు.తెలంగాణ ప్రజలు సుభిక్షం గా ఉండాలని. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు.వైద్య సిబ్బంది. అందరి పై అమ్మవారి ఆశీస్సులు ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాస్ మీడియా అధికారి శ్రీనివాస్, డి.పి.హెచ్.ఎన్ విజయలక్ష్మి, వ్యక్తిగత సహాయకులు?సురేష్, అన్నపూర్ణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఇండోర్ స్టేడియం నిర్మించాలి



**ఆమనగల్లు ఆగస్టు 3 (చైతన్య గళం):** ఆమనగల్లు క్రీడాకారుల సౌకర్యార్థం ఆమనగల్లు పట్టణంలో ఇండోర్ స్టేడియం నిర్మించాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని ఆమనగల్లు బ్యాడ్మింటన్ క్లబ్ సభ్యులు కోరారు. హైదరాబాదులోని ఎమ్మెల్యే నివాసంలో శనివారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని ఆమనగల్లు బ్యాడ్మింటన్ క్లబ్ అధ్యక్షుడు వీరబొమ్మ రామ్మోహన్, కార్యదర్శి కొట్ర మల్లేష్ ,సభ్యుడు ఆనంద్ కుమార్ లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డిని వారు సత్కరించారు. అనంతరం ఆమనగల్ పట్టణంలో ఇండోర్ స్టేడియం నిర్మించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఆమనగలు పట్టణంలో క్రీడాకారుల కోసం ఎలాంటి క్రీడామైదానం లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని వారు వివరించారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రతి మండల కేంద్రంలో మినీ స్టేడియం నిర్మించనున్నట్లు చెప్పారు.

## ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలిపిన నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలిపిన బచ్చు రాము



**వనపర్తి ఆగస్టు 3 (చైతన్య గళం):** ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంపై శనివారం బిజెపి వనపర్తి పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు.సుప్రీం కోర్టులో ఎస్సీ వర్గీకరణ అంశంపై జరిగిన చర్చల్లో అనుకూలమైన తీర్పునిచ్చిన న్యాయమూర్తులకు, ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలిపిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ఈ సందర్భంగా బచ్చు రాము కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు చిత్తారి ప్రభాకర్, జిల్లా ఉపాధ్యక్షులు కుమారస్వామి, సుమిత్రమ్మ,రామన్న వెంకటేశ్వర్ రెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి పెద్దిరాజు,జిల్లా కార్యదర్శి రామ్మోహన్, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి మామిళ్ళపల్లి రాయన్న సాగర్,బిజెపి ఎస్సీ మోర్చా సీనియర్ నాయకులు నారాయణ, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు సుబ్రహ్మణ్యం,జిల్లా కార్యవర్గ సభ్యులు గోపీనాథ్, బిజెపి సీనియర్ నాయకులు బాలస్వామి, జిల్లా ఎస్సీ మోర్చా జనరల్ సెక్రెటరీ నరసింహ, బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు పెద్దమారు రాము,ఓబిసి మోర్చా ప్రధాన కార్యదర్శి కృష్ణ గౌడ్,మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఖలీల్, పట్టణ కార్యదర్శి కడమంచి శివ బిజెపి నాయకులు నవీన్,బిజెపి నాయకులు పెద్దపులి కిరణ్,రాములు, రవి, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ మల్లు రవికి శుభాకాంక్షలు



**హైదరాబాద్ ఆగస్ట్ 3 (చైతన్య గళం):** ఎస్సీ, ఎస్టీ స్టాండింగ్ కమిటీ సభ్యులుగా నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి ఎన్నికైన సందర్భంగా శనివారం ఎంపీ నివాసంలో ఆయనను ఆమనగల్లు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు పుష్పగుచ్చాలు అందించి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పాలకూర్ల రవికాంత్ గౌడ్ తదితరులు పాల్గన్నారు.

## నిరుపేద కుటుంబానికి MRR యువసేన, YSR అభిమాన సంఘం ఆర్థిక సహాయం



**యాచారం ఆగస్ట్ 3 (చైతన్య గళం):** గత వారం రోజుల క్రితం మేడిపల్లి గ్రామ నివాసి కందుకూరి రమేష్ అనారోగ్యంతో మృతి చెందారు. ఈరోజు రమేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు MRRయువసేన నాయకులు ఈసందర్భంగా రమేష్ కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీ ముచ్చర్ల సంపత్ కుమార్, కీర్తి మధుకర్ రెడ్డి మాజీ వార్డు సభ్యులు తాండ్ర మహేష్ మండల్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కందుకూరి బాల్రాజ్ గ్రామ అధ్యక్షులు జమ్మగుండాలు గ్రామ ఉపాధ్యక్షులు నల్లోల గణేష్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముచ్చర్ల మహేష్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కందుకూరి యాదయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు, నల్లుల జగన్, మంద నరసింహ మొరుగు రాజు తదితరులు ఉన్నారు.

## ఎస్సీ, ఎస్టీ స్టాండింగ్ కమిటీ పదవికి మల్లు రవి ఎంపిక హర్షణీయం





**ఆమనగల్లు ఆగస్ట్ 3 (చైతన్య గళం):** ఎస్సీ,ఎస్టీ సంక్షేమ స్టాండింగ్ కమిటీ సభ్యులుగా మల్లు రవి ఎంపికవ్వడం హర్షణీయం అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వస్పుల జంగయ్య అన్నారు.బలహీన వర్గాల గొంతుకై పార్లమెంట్లో గళం వినిపించే మల్లు రవి కి ఈ పదవి దక్కడం సంతోషకరం అని ఎస్సీ, ఎస్టీల అభ్యుదయానికి మల్లు రవి పాటు పడతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మల్లు రవిని ఆయన నివాసంలో ఘనంగా సత్కరించారు.

## రోడ్డు ప్రమాదంలో రమేష్ నాయక్ మృతి



**ఆమనగల్లు ఆగస్టు 3 (చైతన్య గళం):** హైదరాబాద్ -శ్రీశైలం జాతీయ రహదారి పై ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని పెంట తాండ సమీపంలో సాయంత్రం కారు-ఆటో కు జరిగిన రోడ్డు ప్రమాదంలో రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మండలంలోని పులుగోనిపల్లి తాండకు చెందిన బానవత్. రమేష్ నాయక్ ( 40 ) మృతి చెందారు, మృతుడికి భార్య సీత ఇద్దరు కుమారులు ఉన్నారు కాగా ప్రమాదానికి కారణమైన వ్యక్తిని ఆమనగల్లులో అదుపులోకి తీసుకున్నారు.

## ఎస్సీ వర్గికరణ పై సుప్రీం చరిత్రాత్మక తీర్పు హర్షనీయం



**ఎల్.బి నగర్ ఆగస్ట్ 3 (చైతన్య గళం):** ఎస్సీ వర్గీకరణ చేసేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వాలకు నిర్ణయ అధికారాన్ని సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు వెలువడించింది.ఈ నిర్ణయాన్ని తాము స్వాగతిస్తున్నామని ఐ ఎస్ సాధన్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు నాగరి దాస్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 50 సంవత్సరాల మాదిగ మాదిగ ఉపకులాల వెనుకబాటు తనానికి సుప్రీంకోర్టు ధర్మాసనం ఇచ్చిన తీర్పు మాదిగ మాదిగ ఉపకులాలకు చిరస్థాయిగా ఉండి దళిత జాతి మనుగడకు బీజం పోసినట్టు ఉందని దళితులందరూ సంబరం జరుపుకునే గొప్ప పండగ జరుపుకోవాలని సుప్రీంకోర్టు న్యాయమూర్తులకు సుప్రీంకోర్టు తీర్పును అంగీకరించి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అమలు జరుపటకై ప్రకటన చేసినందుకు ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి కి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## పొట్టి శ్రీరాములు పేరు తొలగించడం సబబు కాదు

**-ఆకుల రమాకాంత్**

**హైదరాబాద్ ఆగస్టు 3 (చైతన్య గళం):** అసెంబ్లీలో ముఖ్యమంత్రి చెప్పిన విధంగా, తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరు తొలగించడం ఎంత మాత్రం సబబు కాదు అని రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు ఆకుల రమాకాంత్ గుప్త అన్నారు.సురవరం ప్రతాపరెడ్డి తెలంగాణకు చేసిన సేవలు చిరస్మరణీయమే, కానీ పొట్టి శ్రీరాములు గారి పేరు తొలగించి వారి పేరు పెట్టడం ఎంత మాత్రం సమంజసం కాదు అని ప్రభుత్వం నూతనంగా నిర్మించ తలపెట్టిన స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీకి సురవరం సుధాకర్ రెడ్డి పేరును పెట్టాలని ఆయన సూచించారు.

# ఆర్వోఆర్ ముసాయిదా బిల్లు పై ఆగస్టు 23 వరకు అభిప్రాయాల సమర్పణ

**-ఆర్వోఆర్ ముసాయిదా బిల్లు పై ఆగస్టు 23 వరకు అభిప్రాయాల సమర్పణ**
**-సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్.**
**-పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి పటిష్ట చర్యలు.**
**-పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యల పై జిల్లా కలెక్టర్లు ,అదనపు కలెక్టర్లు తహసిల్దారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీసీఎల్ఏ కమిషనర్.**



(చైతన్య గళం): -మహబూబాబాద్
భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రవేశ పెట్టనున్న నూతన ఆర్వోఆర్ చట్టం ముసాయిదా బిల్లు పై అభిప్రాయాలను ఆగస్టు 23 వరకు సమర్పించాలని సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ తెలిపారు.
శనివారం సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ హైదరాబాద్ సీసీఎల్ఏ కార్యాలయం నుంచి మహబూబాబాద్ ,రాజన్న సిరిసిల్ల , జగిత్యాల ,జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి ఆసిఫాబాద్ నారాయణపేట, ములుగు, ఆదిలాబాద్ ,జనగామ నిర్మల్ ,నిజామాబాద్ జిల్లాల కలెక్టర్లతో పెండింగ్ భూ సమస్యల పరిష్కారం పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రివ్యూ నిర్వహించారు.జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ రెవెన్యు అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్ తో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.జిల్లాలో ఇప్పటి వరకు పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారానికి తీసుకున్న చర్యల పై జిల్లాల వారీగా అడిగి తెలుసుకున్నారు. రికార్డులు పరిశీలించి క్షేత్రస్థాయిలో విచారణ చేసిన తర్వాత సంబంధిత దరఖాస్తుల ఆన్ లైన్ లో అప్ డేట్ చేసి పరిష్కరించాలని అన్నారు. సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, నూతన ఆర్వోఆర్ చట్టం ముసాయిదా బిల్లును రూపొందించి ప్రజలకు అందుబాటులో పెట్టిందని అన్నారు .నూతన చట్టం ముసాయిదా క్రింద సెక్షన్ 4 ప్రకారం క్రొత్త ఆర్వోర్ రికార్డ్ రూపకల్పన, అందుబాటులో ఉన్న రికార్డ్ సవరణకు అవకాశం ఉందని, గత చట్టం కింద నిలిచిపోయిన సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారానికి సెక్షన్ 6 వెసులుబాటు కల్పించిందని, సిసిఎల్ఏ వెబ్ సైట్ నందు ముసాయిదా బిల్లు అందుబాటులో ఉందని అన్నారు. ఆర్వోఆర్ ముసాయిదా బిల్లు పై ప్రజలు తమ సలహాలు సందేహాలు, అభిప్రాయాలను సిసిఎల్ఏ వెబ్ సైట్ www.ccla.telangana.gov.in ror-rev@telangana.gov.in మెయిల్ ద్వారా ఆగస్టు 23 వరకు తెలియజేయాలని ఆయన తెలిపారు. రాష్ట్రంలోని అదనపు కలెక్టర్లు, రెవెన్యూ డివిజన్ అధికారులు నూతన ఆర్వోఆర్ చట్టం ముసాయిదా బిల్లును పరిశీలించి, క్షేత్రస్థాయిలో ఉన్న భూ సమస్యల పరిష్కారానికి అవసరమైన సలహాలు సూచనలు సకాలంలో అందజేయాలని సీసీఎల్ఏ కమిషనర్ సూచించారు. ప్రజల నుండి వచ్చిన సూచనలు సలహాలు మేరకు కొత్త చట్టాన్ని ప్రభుత్వం రూపొందిస్తుందని సీసీఎల్ఏ కమిషనర్ తెలిపారు. నూతన ఆర్వోఆర్ చట్టం అమలులోకి వచ్చే లోపు పెండింగ్ ధరణి దరఖాస్తులను పరిష్కరించాలని, మరో 3 వారాల వ్యవధిలో పూర్తి స్థాయిలో ధరణి దరఖాస్తులు పరిష్కారమయ్యే విధంగా అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేయాలని ఆయన ఆదేశించారు. ధరణి ద్వారా వచ్చిన దరఖాస్తులను తిరస్కరించే పక్షంలో తప్పనిసరిగా కారణాలను తెలియజేయాలని సీసీఎల్ఏ కమిషనర్ అధికారులకు సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో మహబూబాబాద్, తొర్రూరు ఆర్డీఓ లు ఎల్.అలివేలు, నరసింహారావు,వివిధ మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

## ఎస్సీ ల వర్గీకరణతో మాదిగల అభివృద్ధి

**-బిజెపి దళిత మోర్చా జిల్లా కార్యదర్శి మంద శివ మాదిగ**



(చైతన్య గళం):/మిర్యాలగూడ ప్రతినిధి
మిర్యాలగూడ ఎస్సీల ఏబిసిడి వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టులో తీర్పు ఇవ్వడం పట్ల దళిత మోర్చా జిల్లా కార్యదర్శి మంద శివ మాదిగ హర్షం వ్యక్తం చేశారు శనివారం నాడు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా ఏబిసిడి వర్గీకరణ కోసం సుదీర్ఘ పోరాటం జరుగుతుంది ఈ సుదీర్ఘ పోరాటంలో ఎంతోమంది అమరులైనారు గత ప్రభుత్వాలు ఏమీ పట్టించుకోపోగా ఎన్డీఏ గవర్నమెంట్ గౌరవనీయులు నరేంద్ర మోడీ మాదిగలకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని గ్రహించి స్వయంగా మోడీ చొరవతో దీనికి పరిష్కారం మార్గం లభించింది ఏబిసిడి వర్గీకరణతో మాదిగల అభివృద్ధికి ఎంతో దోహదం పడుతుందని ఈ సందర్భంగా మాట్లాడడం జరిగింది

## అంగన్వాడీ కేంద్రంలో వ్యాక్సినేషన్



(చైతన్య గళం):,ఆలేరు ఆర్సీ
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపురం గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో చిన్న పిల్లలకు వ్యాక్సినేషన్ టీకాలు వేశారు . ఈ సందర్భంగా ఏ ఎన్ ఎం మమత మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల బారిన పడకుండా పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని తల్లులను కోరారు . తల్లి పాలతోనే బిడ్డకు ఆరోగ్యం అని అన్నారు . పిల్లలకు సమయానికి టీకాలు వేయించాలని కోరారు . ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ సాంబులమ్మ , ఆశా కార్యకర్త రజిత , అంగన్వాడి టీచర్ , ఆయా , చిన్న పిల్లలు , గర్భిణీ స్త్రీలు , బాలింతలు తదితరులు పాల్గొన్నారు .

## నూతన డిజిపి ని మర్యాదపూర్వకంగా కలిసిన కోలేటి దామోదర్



హైదరాబాద్ ఆగస్టు 3 (చైతన్య గళం):
తెలంగాణ డిజిపిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డా" జితేందర్ ని శనివారం హైదరాబాద్ డిజిపి కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌజింగ్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ కోలేటి దామోదర్ మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు.ఈ సందర్భంగా పలు విషయాలపై చర్చించారు.

## 42 శాతం రిజర్వేషన్ల కొరకై నిరసన ఆర్డిఓ కి వినతి పత్రం

**-పోలగాని వెంకటేష్ గౌడ్**



(చైతన్య గళం):/మిర్యాలగూడ ప్రతినిధి
రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు పోలగాని వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో మిర్యాలగూడ ఆర్డీవో ఆఫీసులో నిరసన తెలియజేసి రెఫరెండేషన్ ఇవ్వటం జరిగినది ఈ కార్యక్రమంలో వేములపల్లి బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు పల్ల వెంకటయ్య మిర్యాలగూడ మండల బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు నక్క నగేష్ ఆధ్వర్యంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి తమ ఎన్నికల మేనిఫెస్టోలో కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో శిలా శాసనాలు అనే పేరు ప్రకటించినట్లు తక్షణమే కులగణన చేసి వారు ప్రకటించినట్లు 42 శాతం బీసీ రిజర్వేషన్లు స్థానిక సంస్థలలో పెంచాలని, కోరుచున్నాము కేంద్ర ప్రభుత్వం కుల గణన అంశాన్ని హేళన చేసే విధంగా కులాలు లేని వారే కుల గణన అంశాన్ని కోరుతున్నారనే వ్యాఖ్యలను నిరసించాలని ఈనెల 3 తేదీ నుంచి జాతీయ బీసీ సంక్షేమ సంఘం టైగర్ ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలోఅన్ని జిల్లాల కేంద్రాల్లో నిరసనకై తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ పిలుపుమేరకు జరిగే నిరసన కార్యక్రమాలలో ఇవి ప్రధాన డిమాండ్లు. 1. తక్షణమే కుల గణన షెడ్యూలు ప్రకటించాలి. 2. ఇచ్చిన హామీ మేరకు 42 శాతం బీసీ రిజర్వేషన్లు పెంచి తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి. 3. దీనిపై బిజెపి రాష్ట్ర పార్టీ తమ వైఖరి తెలియజేయాలి. ఇందుకే పెంచిన బీసీ రిజర్వేషన్లు (42%) అన్ని రంగాలలో అమలకై షెడ్యూలు 9లో పెట్టి పార్లమెంటులో ఆమోదింప చెయ్యాలి. నామినేటెడ్ పోస్టులలో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా బీసీలకు అవకాశం కల్పించాలి మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ కమిటీని బీసీలకు కేటాయించాలని కోరుచున్నాము కార్యక్రమంలో బిసి సీనియర్ నాయకులు జెలా వెంకటేశ్వర్లు సైదులు రామకృష్ణ విష్ణు శ్రీను రాములు నాగయ్య వీరమల్ల సైదులు బీసీ నాయకులు పాల్గొన్నారు.

## నేడు అమావాస్య అన్నదాన కార్యక్రమం

ఎల్బీనగర్ ఆగస్టు 3 (చైతన్య గళం):
ఎల్బీనగర్ అమావాస్య సందర్భంగా వనస్థలిపురం గణేష్ టెంపుల్ వద్ద రేపు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు చింతల రజినీకాంత్ గుప్త ఒక ప్రకటనలో తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ పూర్వ చైర్మన్ ,ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ గుప్తా హాజరవుతున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.


## నిరుద్యోగులను మోసం చేసిన కాంగ్రెస్ జాబ్ క్యాలెండర్

**-బిఆర్ఎస్వీ మండల కార్యదర్శి కూరెల్ల మణికుమార్**

(చైతన్య గళం): ,ఆలేరు ఆర్సీ
కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన జాబ్ క్యాలెండర్ లో ఉద్యోగ ఖాళీల గూర్చి లేకపోవడం గమనార్హం, కేవలం ఆ క్యాలెండర్ ఏ పరీక్ష ఎప్పుడు పెడుతామో,అర్హత అనేది తప్ప మరేమీ లేదని అన్నారు. వాటితో నిరుద్యోగులకు వొరోగేది ఎంటో చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీ యావత్ తెలంగాణ నిరుద్యోగులను వారి అధికార దాహం కోసం వాడుకొని నేడు కుర్చీలో కూర్చున్న తరువాత వారి సమస్యలు అసలు వారిని పట్టించుకొనే పరిస్థితుల్లో వారు లేరని వాపోయారు. రానున్న రోజుల్లో అదే నిరుద్యోగులు ప్రతి ఎన్నికల్లో మీకు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు అని బిఆర్ఎస్వీ మండల కార్యదర్శి కూరెళ్ళ మణికుమార్ అన్నారు.

## గోగువారిగూడెం అంగన్వాడీ సెంటర్ 2 లో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

**-మొదటి ఆరు నెలలు తల్లిపాలే బిడ్డకు శ్రేష్టం**
**అంగన్వాడీ టీచర్ ఝాన్సీరాణి**




(చైతన్య గళం): /మిర్యాలగూడ ప్రతినిధి
మిర్యాలగూడ మండలం చిల్లాపురం సెక్టర్ పరిధిలోని గోగువారి గూడెం అంగన్వాడి సెంటర్ టు పరిధిలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు ఎంతో అవసరమో తెలియజేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. అమ్మ పాలను శిశువుకుఅందించేందుకు ఆధునిక సమాజంలో మహిళలు కొంత వెనుకడుగు వేస్తున్నారుఫలితంగా ఇటు తల్లులు వాటి పిల్లలు వివిధ రుగ్మతల బారిన పడుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆగస్టు ఒకటి నుంచి ఏడో తేదీ వరకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. శిశువుకు మాంసకృతులు, కొవ్వులు, పిండి పదార్థాలు, ద్రవాలన్నీ తల్లి ముర్రుపాల ద్వారానే అందుతాయి. మొదటి ఆరు నెలల తల్లిపాలే బిడ్డకు అమృత ఆహారం శిశువులో వ్యాధినిరోధక శక్తి పెరిగి వ్యాధులు తక్కువగా వచ్చే అవకాశం ఉంటుందని వైద్యులు సూచిస్తున్నారు. బొప్పాయి క్యారెట్ పాలకూర గుడ్డు వంటివి పాలు పడేందుకు దోహదపడుతున్నాయని అంగన్వాడి టీచర్ ఝాన్సీ రాణి తెలిపారు ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ శకుంతల, గర్భిణీలు బాలింతలు, ఆయమ్మ తదితరులు పాల్గొన్నారు

## ఆకస్మికంగా గ్రామాలను సందర్శిస్తున్న ఎంపిడిఓ రాములు నాయక్





(చైతన్య గళం): ,ఆలేరు ఆర్సీ
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం శనివారం రోజు రాయిపల్లి, సర్వపల్లి గ్రామాలను ఆకస్మికంగా సందర్శించిన ఎంపిడిఓ రాములు నాయక్. పచ్చదనం పరిశుభ్రత పై ఎక్కువగా ఫోకస్ పెట్టిన ఎంపిడిఓ రాములు నాయక్. వర్కు ఐడి వారిగా మొక్కలకు గుంతలు తీసి మొక్కలు నాటాలని నాటిన మొక్కలకు నీటిని సరఫరా చేయాలని అన్నారు. నాటిన మొక్కలు ఏదికూడ చనిపోకుండా కాపాడాలని అన్నారు. రాయిపల్లి సర్వపల్లి గ్రామాల్లోనీ నర్సరీలను, మొక్కలు నాటిన కమ్యూనిటీ ప్రాంతాలలోని మొక్కలను పరిశీలించారు. అనంతరం పలు సలహాలు సూచనలు చేశారు. వీరివెంటా గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ ఏఫ్ఏలు, గ్రామ పంచాయతీ సిబ్బంది ఉన్నారు.